www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 22 మార్చి 2025 | 5 | పశ్చిమ గోదావరి



మాతా శిశు మరణాల నివారణకు చర్యలు : డిఎంహెచ్ఒ

మొగల్తూరు: జిల్లాలో మాతా, శిశుమరణాల నివారణకు చర్యలు చేపడతామని జిల్లా వైద్యాధికారి జి.గీతాబాయి అన్నారు. మొగల్తూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. వైద్య సేవలపై సిబ్బందితో సమీక్షించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణ గదులను పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. అధిక ఉష్ణోగ్రతలు, వడదెబ్బ ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు రోజుకు రెండు ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందించనున్నామన్నారు. బ్రెస్ట్, గర్భాశయ కేన్సర్లపై సర్వే నిర్వహిస్తున్నామని, ఆ ప్రక్రియ త్వరలోనే పూర్తి కానుందని చెప్పారు. కేన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే నివారణ సాధ్యమేనన్నారు. పిఎంపిలు, ఆర్ఎంపిలు పరిమితికి లోబడి ప్రాథమిక చికిత్స మాత్రం అందించాలన్నారు. స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌ల వద్ద రుసుముల వివరాలు తెలిపేలా బోర్డుల ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ఆమె వెంట వైద్యులు దినేష్‌కుమార్, కె.లక్ష్మీపార్వతి, ఎంపిహెచ్ఇఒ ఎఎస్ఎన్.మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణం.. కష్టమే..!

బిసి, కాపు కార్పొరేషన్ రుణాలకు పెద్దఎత్తున దరఖాస్తులు
నేటితో ముగియనున్న దరఖాస్తుల గడువు
అర్హత పక్కన పెట్టి అధికార పార్టీ నేతలు చెప్పినోళ్లకే రుణమా?
ఏలూరు, పశ్చిమలో 3,600 యూనిట్లకు బిసి కార్పొరేషన్ రుణాలు
కాపు కార్పొరేషన్‌కు 1,387, ఇడబ్ల్యుఎస్ కోటా కింద 215 యూనిట్లు
రూ.లక్ష నుంచి రూ.ఐదు లక్షల వరకూ రుణ పరిమితి, 50 శాతం సబ్సిడీ
జనరిక్ మెడికల్ స్టోర్ యూనిట్లు 38 మంజూరు

'బిసి, కాపు కార్పొరేషన్ రుణాలకు అర్హతతో సంబంధం లేదా.. అధికార పార్టీ నాయకులు ఎవరికి చెబితే వారికే రుణం ఇవ్వనున్నారా.. ఎవరికి రుణం ఇవ్వాలో ఇప్పటికే నిర్ణయం జరిగిపోయిందా.. దరఖాస్తు చేసుకునే వారికి నిరాశే మిగలనుందా' అంటే అవుననే సమాధానం వస్తోంది. బిసి కార్పొరేషన్ రుణాల మంజూరుకు సంబంధించి గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బిసి కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపిక ఏ విధంగా జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది.



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

గత ప్రభుత్వం బిసి, కాపు కార్పొరేషన్ రుణాలను మంజూరు చేయకపోవడంతో జనాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో తాము అధికారంలోకి వస్తే బిసి, కాపు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేస్తామని కూటమి నేతలు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బిసి, కాపు, ఇడబ్ల్యుఎస్ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నెల పదో తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరణ సాగుతోంది. ఈ నెల 22వ తేదీ శనివారంతో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియనుంది. దరఖాస్తులు గడువు పెంచే అవకాశం ఉందని చెబుతున్నప్పటికీ అధికారికంగా మాత్రం ఇంకా ఉత్తర్వులు రాలేదు. బిసి కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ఏలూరు జిల్లాలో 1,900 యూనిట్లు ఏర్పాటుకు రూ.18.10 కోట్లు ఇచ్చేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పశ్చిమగోదావరి జిల్లాకు సైతం 1,900 యూనిట్లు మంజూరు జరిగింది. కాపు కార్పొరేషన్ యూనిట్లు ఏలూరు జిల్లాలో 693, పశ్చిమలో 694 యూనిట్లు మంజూరయ్యాయి. ఇడబ్ల్యుఎస్ కింద మరో 215వ యూనిట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. యూనిట్‌ను బట్టి రూ.లక్ష నుంచి రూ.ఐదు లక్షల వరకూ రుణం మంజూరు కానుంది. మంజూరైన రుణంలో ప్రభుత్వ 50 శాతం వరకూ సబ్సిడీ ఇవ్వనుంది. రూ.రెండు లక్షల రుణం తీసుకుంటే రూ.లక్ష సబ్సిడీ వర్తిస్తోంది. మిగిలిన యూనిట్లకు ఇచ్చిన సొమ్ములో సగం సబ్సిడీగా ప్రభుత్వం ఇవ్వనుంది. బిఫార్మసీ, ఎంఫార్మసీ చదువుకున్న వారికి జనరిక్ మెడికల్ స్టోర్‌కు సంబంధించి 38 యూనిట్లు మంజూరయ్యాయి. దీనికి రూ.ఎనిమిది లక్షల రుణం ఇవ్వనున్నారు. దీంతో ఎంతోమంది పెద్దఎత్తున కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకుంటున్నారు. అర్హత ఉన్నప్పటికీ బిసి కార్పొరేషన్ రుణం వస్తుందా అంటే జరగుతున్న పరిణామాలు మాత్రం రావనే చెబుతున్నాయి. దరఖాస్తుల గడువు ముగిసిన తర్వాత బ్యాంకర్లు, ఎంపిడిఒ, పట్టణాల్లో అయితే బ్యాంకర్లు, మున్సిపల్ కమిషనర్లు సంయుక్తంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఈ ఎంపిక పారదర్శకంగా ఉంటుందా అనే అనుమానాలు నెలకొన్నాయి.

లబ్ధిదారుల ఎంపిక ముందే పూర్తయిందా?

బిసి, కాపు కార్పొరేషన్ రుణాల లబ్ధిదారులను గ్రామాల్లోని నాయకులు ముందే ఎంపిక చేసేస్తున్న పరిస్థితి కన్పిస్తోంది. మన గ్రామానికి ఇంతమందికి కార్పొరేషన్ రుణాలు ఇస్తానన్నారని, ఫలానావాళ్లు దరఖాస్తు చేసుకోవాలంటూ నాయకులు లబ్ధిదారులను ముందే నిర్ణయించి దరఖాస్తు చేయిస్తున్నారు. తాము చెప్పిన వాళ్లకు మాత్రమే కార్పొరేషన్ రుణం వస్తుందంటున్నారు. సామాజిక తరగతికి చెందిన (కోస్ట్) సర్టిఫికెట్లు సైతం వారే పూర్తి చేయించి అధికారులతో మాట్లాడి చేయిస్తున్నారు. యూనిట్ ఏర్పాటు కూడా అక్కర్లేదన్నట్లు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే రూ.రెండు లక్షలు కార్పొరేషన్ రుణం మంజూరైతే సబ్సిడీ పోను, మిగిలిన సొమ్ము రూ.లక్ష బ్యాంకర్లకు ముందుగానే కట్టేయాలని చెబుతున్నారు. అప్పుడు బ్యాంకులు రూ.రెండు లక్షలు ఇస్తాయని, బ్యాంకర్లు ఇచ్చే రూ.లక్షపోను రూ.లక్ష మిగులుతుందని, అది లబ్ధిదారులు తీసుకుని నాయకులు నిర్ణయించిన వాటా వారికి చెల్లించుకోవాలనే చర్చ సాగుతోంది. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం పెద్దఎత్తున కార్పొరేషన్ రుణాలు ఇచ్చినప్పటికీ జన్మభూమి కమిటీలు ఇదేవిధంగా రంగ ప్రవేశం చేసి రుణాల వితరణను పక్కదోవ పట్టించిన పరిస్థితి ఉంది. ఇప్పుడు కూడా అదే తరహాలో కార్పొరేషన్ రుణాల వితరణ పక్కదోవ పట్టే పరిస్థితి రానుందనే చర్చ గ్రామాల్లో నడుస్తోంది. లబ్ధిదారుల ఎంపికలో లాటరీ ప్రక్రియ నిర్వహిస్తే కొంతమేర పారదర్శకత ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కార్పొరేషన్ రుణాలు ముందే నిర్దేశించిన వారికే చేరతాయో.. అర్హులకు దక్కుతాయో తెలియాలంటే కొద్దిరోజులు వేచిచూడాల్సిందే.

నిషేధిత మందులు స్వాధీనం
మందుల దుకాణాలపై అధికారుల దాడులు


స్వాధీనం చేసుకున్న నిషేధిత మందులు, నిందితుడు నాగేశ్వరరావు

ప్రజాశక్తి - తణుకు

రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులపై నిర్వహించిన దాడుల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని మందుల దుకాణాల్లో ఔషధ నియంత్రణ శాఖాధికారులు సోదాలు నిర్వహించారు. తణుకు డ్రగ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో విజిలెన్స్, ఈగల్, ఔషధ నియంత్రణశాఖ సిబ్బంది సంయుక్తంగా సోదాలు నిర్వహించారు. వైద్యపరంగా తణుకు పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రులతోపాటు మెడికల్ హోల్‌సేల్, రిటైల్ దుకాణాలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని మెడికల్ షాపుల్లో అక్రమ మందులు విక్రయిస్తున్నారనే ప్రచారం ఉంది. పట్టణంలోని గీతా ఫార్మసీ, శ్రీదేవి మెడికల్, వెంకటసాయి మెడికల్ షాపుల్లో సోదాలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో తంగిరాల వారి వీధిలో ఒక బహుళ అంతస్తు పైభాగంలో నిషేధిత మందులు విక్రయిస్తున్నాడనే సమాచారంతో అధికారులు దాడి చేశారు. దానికి సంబంధించి అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెంట్ల నాగేశ్వరరావు తన చిన్నమ్మతో కలిసి బహుళ అంతస్తు పైభాగంలో నివాసముంటున్నారు. చిన్నమ్మ తేతలిలోని ఒక నెయ్యి ఫ్యాక్టరీలో పని చేస్తుంది. అక్రమ సంపాదనార్జన చేయాలనే ఉద్దేశంతో నిషేధిత మందులను మందుల దుకాణాల్లో విక్రయిస్తుంటాడు. గతేడాది ఏప్రిల్ నుండి 2025 మార్చి 15వ తేదీ వరకు సుమారు రూ.5,47,270 నిషేధిత మందులను కొనుగోలు చేశాడని గుర్తించారు. ఫోన్ పే ద్వారా ఈ వివరాలు తెలుసుకున్నారు. నాగేశ్వరరావు రావులపాలెంలోని బస్వు వెంకటసుబ్బారావు వద్ద నుండి ఈ నిషేధిత మందులను కొనుగోలు చేసేవాడని తెలిపారు. మత్తు కోసం వినియోగించే ఆల్ప్రాజోలం, వయాగ్రా, గర్భ విచ్ఛిత్తి కోసం వాడే అబార్షన్ కిట్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సోదాల్లో డ్రగ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావుతోపాటు విజిలెన్స్ ఎస్ఐ కె.సీతారాం, ఈగల్ ఇన్స్పెక్టర్ సూర్యమోహన్, సిఐ రాంబాబు పాల్గొన్నారు.

53 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మాణం పూర్తి
జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి


మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలోని 55.37 కిలోమీటర్లు మేర సిమెంట్ రోడ్లు పనులు ప్రారంభించామని, ఇప్పటివరకు 53.54 కిలోమీటర్లు మేర సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి శుక్రవారం పంచాయతీరాజ్ శాఖా మంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సిమెంట్ రోడ్లు, గోకుల్ షెడ్లు, ఫారంపాండ్స్ పురోగతిపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భీమవరం కలెక్టరేట్ నుండి కలెక్టర్ నాగరాణి, డ్వామా పీడీ డాక్టర్ కెసిహెచ్.అప్పారావు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి కె.శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సిమెంట్ రోడ్లు మిగిలి ఉన్న కొద్దిపాటి పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామన్నారు. ఉపాధి హామీ పనుల్లో లక్షా 1,977 కుటుంబాలకు చెందిన లక్షా 46,780 మందికి 36,45,149 పని దినాలు కల్పించగా 3,397 కుటుంబాలకు వంద రోజులు పని కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో 950 గోకులం షెడ్లు మంజూరయ్యాయని, ఇప్పటి వరకు 354 గోకులం షెడ్లు పనులు పూర్తయ్యాయని అన్నారు. 556 గోకులం షెడ్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పంచాయతీరాజ్ ఎస్ఇ కె.శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సర్వేలు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న వివిధ సర్వేలను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేసేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ నాగరాణి జిల్లాలోని మండలాభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వర్క్ ఫ్రం హోమ్, మిస్సింగ్ సిటిజన్స్, ఎన్‌పిసిఐ, ఇకెవైసి, పిల్లల ఆధార్ నమోదు, జియో ట్యాగింగ్ అంశాలపై మండలాలవారీ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంకా 10,748 మంది పిల్లల ఆధార్ నమోదు కాలేదని, సత్వరమే ఆధార్ నమోదు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. వర్క్ ఫ్రం హోమ్ సర్వే పురోగతి చాలా తక్కువ ఉందని, త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మిస్సింగ్ సిటిజన్స్ డేటాలో 16,984 మంది వివరాలను తెలుసుకొని సాధ్యమైనంత వరకు నమోదు చేయాలని తెలిపారు. రాష్ట్రం వెలుపల నివశిస్తున్న 58,062 మంది డేటాను సేకరించాలన్నారు.

విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలి

భారాలు తగ్గిస్తామని చెప్పి మోపడం సిగ్గుచేటు
స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపకపోతే మరో విద్యుత్ సమరానికి సిద్ధం
సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్

ప్రజాశక్తి - భీమవరం

గత ప్రభుత్వం సెకితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయడం కుదరదని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం అత్యంత దారుణమని, తక్షణం విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ భారాలు తగ్గిస్తామని చెప్పి మరింత భారాన్ని కూటమి ప్రభుత్వం మోపడం దుర్మార్గమన్నారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాన్ని గ్రహించి విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రకాశం చౌక్‌లో సిపిఎం రాష్ట్ర కమిటీ ముద్రించిన విద్యుత్ షాక్‌లు బుక్‌లెట్‌ను ఆయన శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల విషయంలో ప్రజలకు ఇచ్చిన హామీని ఉల్లంఘించిందన్నారు. గత ప్రభుత్వం ట్రూఅప్ సర్దుబాటు ఇంధన ఛార్జీలు, స్మార్ట్‌మీటర్లు, సెకితో ఒప్పందాలను ప్రజల ముందుకు తెచ్చిందన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి తీవ్రంగా వ్యతిరేకించిందని గుర్తు చేశారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి మేనిఫెస్టోలో విద్యుత్ భారాలు తగ్గిస్తాం అని హామీ ఇచ్చారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే విద్యుత్ భారాలు తగ్గుతాయని చెప్పి ప్రజలంతా ఓట్లేశారన్నారు. అధికారంలోకి వచ్చి 10 నెలలైనా విద్యుత్ భారాల్లో ఏమార్పూ లేదన్నారు. ఇప్పటికైనా సెకితో చేసుకున్న ఒప్పందాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నూతన విద్యుత్ విధానాలను రద్దు చేయకపోతే ప్రజానీకాన్ని కదిలించి మరో సమరభేరీకి సిద్ధమౌతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు జె.సత్యనారాయణ, మల్లిపూడి ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆశాల ఆందోళన

ప్రజాశక్తి - యలమంచిలి

ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కె.శ్రీవర్ధిని, దేవ సుధాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆశా కార్యకర్తలతో కలిసి మేడపాడు, యలమంచిలి, దొడ్డిపట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సూర్యావతి, సుమలత, కృష్ణవేణి, ప్రసన్న, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండ: ఆశాలు సిద్ధాంతం పిహెచ్‌సి వద్ద ఆందోళన నిర్వహించి వైద్యాధికారి సుప్రియకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల లీడర్ కంకిపాటి లక్ష్మికుమారి మాట్లాడుతూ ఆశాల ఆరోగ్య సేవలు గుర్తించి క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెన్షన్ మంజూరు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఆశాల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు ఎస్.వెంకటేశ్వరరావు, ఆశాలు పాల్గొన్నారు.



యలమంచిలి: వినతి అందిస్తున్న ఆశాలు

కొత్త కౌలుచట్టం వెంటనే తీసుకురావాలి

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఎపి కౌలురైతుల సంఘం ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - నరసాపురం

కూటమి ప్రభుత్వం కౌలురైతులకు ఇచ్చిన హామీ అమలు చేయకుండా తాత్సారం చేస్తుందని ఎపి కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు విమర్శించారు. నూతన కౌలు చట్టాన్ని వెంటనే తీసుకురావాలని కోరుతూ సంఘం ఆధ్వర్యాన సంతకాలు సేకరించి అధికారుల ద్వారా ముఖ్యమంత్రికి పంపుతున్నామని రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ తాము అధికారం చేపట్టగానే వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలు చట్టాన్ని రద్దు చేసి నూతన కౌలు చట్టాన్ని తీసుకొస్తామని నాడు కూటమి నేతలు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల అనంతరం కొత్త కౌలు చట్టానికి విధి విధానాలు రూపొందించి జిల్లాలవారీగా ప్రాంతీయ సదస్సులు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేశారని తెలిపారు. దాని ఆధారంగా నూతన కౌలురైతుల చట్టాన్ని ఇంతవరకు ఎందుకు తీసుకురాలేదో అర్థం కావడం లేదన్నారు. తక్షణమే కొత్త చట్టం తీసుకొచ్చి కౌలురైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ పెద్దిరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలురైతులు కవురు శ్రీనివాసు, పిల్లి కామేశ్వరరావు, నెక్కంటి శ్రీను, యేలూరి రాంబాబు, గుబ్బల నాగేశ్వరరావు, కడలి సింహాచలం, సిరిగినీడి గిరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వినతి అందిస్తున్న నేతలు, కౌలురైతులు

చనిపోయిన వారికి కూలి చెల్లింపు
ఉపాధి హామీ సామాజిక తనిఖీలో వెల్లడి



మాట్లాడుతున్న అప్పారావు

ప్రజాశక్తి - వీరవాసరం

జాతీయ ఉపాధి హామీ పనుల కింద చనిపోయిన వారికి కూడా మస్తర్లు వేసి కూలి సొమ్ము చెల్లించినట్లు సామాజిక తనిఖీలో వెల్లడైంది. ఎన్ఆర్ఇజిఎస్ మండలస్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక డ్వామా పీడీ కెసిహెచ్.అప్పారావు అధ్యక్షతన శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి చెందిన ఈ ప్రజావేదికలో ఫీల్డ్ అసిస్టెంట్లు చేసిన తప్పిదాలను ఎంఆర్‌పిలు నివేదించారు. గత ఆర్థిక సంవత్సరంలోనే ప్రజావేదిక నిర్వహించాల్సి ఉండగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేసి ఇప్పుడు నిర్వహించారు. పని చేయకపోయినా కూలీలకు మస్తర్లు వేయడం, ఒకచోట నాటాల్సిన మొక్కలను వేరొక చోట నాటడం, పని వివరాల బోర్డులు ఏర్పాటు, పని చేసినదానికంటే ఎక్కువ కూలీ చెల్లించడం, సంతకాలు, వేలి ముద్రలు లేకుండా మస్తర్లు వేయడం వంటి తప్పిదాలను ప్రజావేదికలో నివేదించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి వీరవల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ బలుసులగొయ్యిపాలెంలో జగనన్న లేఅవుట్‌కు సంబంధించి పూడాల్సిన అవసరం లేని మెరక స్థలాన్ని పూడ్చినట్టుగా బిల్లులు చెల్లించారని, దీనిపై గత మూడు సంవత్సరాలుగా ప్రజావేదిక దృష్టికి తీసుకొస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకున్నారో ఇప్పటి వరకు ఏఒక్క అధికారి చెప్పలేదన్నారు. దీనిపై డ్వామా పీడీ మాట్లాడుతూ ఉపాధి హామీలో ఎవరి తప్పిదం వల్ల నిధులు దుర్వినియోగమయ్యాయో గుర్తించి వారి నుంచి రికవరీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, వైస్ ఎంపిపి అడ్డాల రాము, జిల్లా విజిలెన్స్ అధికారి పురుషోత్తం, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ అప్పారావు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

లారీ ఢీకొని ప్రయివేటు టీచర్ మృతి



ప్రజాశక్తి - పెనుమంట్ర

మండలంలోని నెగ్గిపూడి రోడ్డులోని కెనాల్ లాకుల వద్ద శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో ప్రయివేటు పాఠశాల టీచర్ దుర్మరణం పాలయ్యారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మార్టేరులోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తున్న చిర్ల సుజాత (55) నెగ్గిపూడిలోని ధనలక్ష్మి అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్నారు. ఆమె శుక్రవారం మధ్యాహ్నం భోజనం చేసేందుకు యాక్టివాపై బయల్దేరింది. ఆమె కెనాల్ లాకుల వద్దకు చేరుకునేసరికి పెనుగొండ వైపు వెళ్తున్న టిప్పర్ లారీ వెనుక నుంచి బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో లారీ వెనుక చక్రాలు ఎక్కడంతో సుజాత తల నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన గురించి తెలియగానే వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ గుడిమెట్ల రామారెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకుని భోరున విలపించారు. మృతురాలి భర్త చిర్ల చిన సూర్యనారాయణరెడ్డి (బాబు) ప్రస్తుతం మార్టేరు శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్‌గా పని చేస్తున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పెనుమంట్ర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అర్హతలేకున్నా పిఎంపిగా వైద్య సేవలు
పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదుపై డిప్యూటీ డిఎంహెచ్ఒ విచారణ

పాలకోడేరు: వేండ్ర గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఎటువంటి అర్హత లేకుండా పిఎంపిగా వైద్య సేవలందిస్తున్నారని అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాల మేరకు వేండ్ర ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో శుక్రవారం డిప్యూటీ డిఎంహెచ్ఒ వి.ప్రసాద్ విచారణ చేపట్టారు. ఇరువురు నుంచి అభిప్రాయాలు సేకరించి వివరాలు నమోదు చేశారు. ఈ నివేదికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి నివేదిస్తామని తెలిపారు. ఈ విచారణలో కొణితివాడ పిహెచ్‌సి వైద్యాధికారి నవనీత్, ఇతర సిబ్బంది ఉన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాయిదా

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

బ్యాంకు ఉద్యోగులు ఈ నెల 24, 25 తేదీల్లో తలపెట్టిన సమ్మె వాయిదా వేసినట్లు యుఎఫ్‌బియు నాయకులు టివి.సూర్యనారాయణ, ఎస్ఎఎస్.ప్రసాద్, జి.జవహర్‌లాల్, బి.ఏడుకొండలు, దివ్య రజని, లింగంపల్లి గాంధీ, దశిక శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీలో జరిగిన చర్చలు సఫలీకృతం కావడంతో సమ్మె వాయిదా వేశారని, ఈ నెల 24, 25 తేదీల్లో బ్యాంకులు యధావిధిగా పని చేస్తాయని పేర్కొన్నారు.

వెంకటస్వామి ఆశయ సాధనకు కృషి చేయాలి
ఉపాధ్యాయ ఎంఎల్‌సి గోపీమూర్తి



నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సి గోపీమూర్తి, నేతలు


ప్రజాశక్తి - భీమవరం

యుటిఎఫ్ ఉద్యమ నిర్మాత, అమరజీవి అప్పారి వెంకటస్వామి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపి మూర్తి పిలుపునిచ్చారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో వెంకటస్వామి 24వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి గోపీమూర్తి మాట్లాడారు. ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య ప్రియ శిష్యులు, యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి అన్నారు. వెంకటస్వామి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ఆయన వదలి వెళ్లిన ఉన్నత ఆశయాల సాధన కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పిఎస్.విజయరామరాజు, జిల్లా గౌరవా ధ్యక్షులు సిహెచ్.పట్టాభి రామయ్య, జిల్లా కార్యదర్శులు సిహెచ్.కుమారబాబ్జి, జి.రామకృష్ణం రాజు, కెఎస్.రామకృష్ణప్రసాద్, డి.ఏసుబాబు, మండల నాయకులు కె.త్రిమూర్తులు, పివి.రమణరాజు, బి.నాగబాబు, ఎం.శివరామరాజు, పి.సీతారామరాజు, రాంభద్రరాజు, శ్రీరంగరాజు, పిల్లి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సునీత విలియమ్స్‌కు అభినందనలు
ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యాన ప్రదర్శన

ప్రజాశక్తి - ఆకివీడు

తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో ఉండి ప్రపంచానికి కావాల్సిన అనేక ప్రయోగాలు చేసి భారత సంతతికి చెందిన సునీత విలియమ్స్ భూమి మీదకు తిరిగి రావడం ఎంతో ఆనందంగా ఉందని ఐద్వా పట్టణ కార్యదర్శి ఎస్.ఉదయ కుమారి, డివైఎఫ్ఐ నాయకులు బి.రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో దొరగారి చెరువు గట్టు వద్ద ప్రదర్శన నిర్వహించారు. మహిళలు అని రంగాల్లో దూసుకుపోతున్నారని తెలిపారు. ఒక మహిళ అంతరిక్షంలో 9 నెలలు ఉండడం ఎంతో గొప్ప విషయమన్నారు. వాస్తవానికి తొమ్మిది రోజుల ప్రయాణం నెట్వర్క్ ప్రభావంతో తొమ్మిది నెలలుగా మారినప్పటికి ఆమె ధైర్య సాహసాలు ప్రదర్శించారని, మహిళాలోకానికి ఒక అద్భుతం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గేదెల లావణ్య, దొడ్డి పద్మ, జి.రాణి, అజ్జి.లక్ష్మి, బొక్క కళ్యాణి, పి.కృష్ణవేణి, బి.అప్పారావు, ఎల్.బలరాం, స్రవంతి పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నాగరాణి

ఇఫ్తార్ విందులో కలెక్టర్

ప్రజాశక్తి - ఆకివీడు

రంజాన్ సందర్భంగా స్థానిక షాది ఖానా భవనంలో శుక్రవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ నాగరాణి పాల్గొన్నారు. ముస్లిం అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ బిలాల్ ఏర్పాటు చేసిన ఈ విందులో ఆమెతో పాటు స్థానిక ప్రముఖులు, పలువురు అధికార అనధికార, లయన్స్ ప్రముఖులు పాల్గొన్నారు.

మహదేవపట్నంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - ఉండి

రోజురోజుకూ పెరుగుతున్న వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించి పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని మహదేవపట్నం పంచాయతీ కార్యదర్శి కేసిరెడ్డి.గోపాలకృష్ణ, గ్రామ రెవెన్యూ అధికారి సైలాడ చిన్నారావు అన్నారు. శుక్రవారం మహదేవపట్నంలో ఉన్నతాధికారుల సూచనల మేరకు గ్రామ పంచాయతీ ఆవరణలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకూ ఎండ తీవ్రత పెరుగుతోందని ప్రతి ఒక్కరూ ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పొలం పనులు ముగించుకుని ఎండలో వెళ్లే రైతులు, వాహనదారులను దృష్టిలో పెట్టుకుని చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ భవనం శుభ్రం

ప్రజాశక్తి వార్తకు స్పందన

పెనుమంట్ర: అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నెగ్గిపూడి అని ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్తకు మంచి స్పందన వచ్చింది. శుక్రవారం ఉదయం గ్రామ పంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శి గుత్తికొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది సచివాలయ భవనం పరిసరాలతో పాటు, భవనం లోపల, పైఅంతస్తులోని గదులన్నీ శుభ్రం చేశారు. భవనం లోపల ఎవరూ ప్రవేశించకుండా తాత్కాలికంగా మెస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు కార్యదర్శి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రూ.35 లక్షల అంచనాతో నిర్మాణం ప్రారంభమై, రూ.26 లక్షల మేర పనులు జరిగాయి. అనంతరం ప్రభుత్వం మారడం వల్ల పనులు ఆగిపోయాయని, మరో 10 లక్షల అదనపు వర్క్ అంచనాతో గ్రాంట్స్ రాగానే, కాంట్రాక్టర్ పనులు చేస్తారని తెలిపారు. మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ ప్రతినిధులు కర్రి మురళీ శ్రీనివాస రెడ్డి, సాకా రాజు, నక్కా నరేష్, పరిసరాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

మొగల్తూరులో రక్తదాన శిబిరం

మొగల్తూరు: మొగల్తూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన శిబిరంలో నరసాపురానికి చెందిన రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 12 మంది రక్తదానం చేశారని కార్యాలయ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ సతీష్, ఐసిడిఎస్ పర్యవేక్షకులు పి.విజయకుమారి, ఎం.శ్రీదేవి, బి.విజయలక్ష్మి, ఎల్‌డిసి ఎ.సరోజిని, కార్యాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగంపై జాగ్రత్తలు తప్పనిసరి

ఆకివీడు: గ్యాస్ వినియోగం పట్ల ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని హెచ్‌పి గ్యాస్ సీనియర్ సేల్స్ మేనేజర్ పిన్.వెంకటేశ్వర్లు సూచించారు. స్థానిక 'ఓం జెనసిస్ హెచ్‌పి గ్యాస్' ఏజెన్సీ వద్ద శుక్రవారం గ్యాస్ సేఫ్టీ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గొట్టాన్ని పరీక్షించుకుని గ్యాస్ లీకేజీ లేకుండా చూసుకోవాలన్నారు. గ్యాస్ సిలిండర్ తీసుకునేటప్పుడు డీలర్ బాయ్ ఉన్నప్పుడే సిలిండర్‌ను పరీక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు డీలర్ కంభంపాటి పల్లి వీరలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సత్యవతి, కంభంపాటి కృష్ణమూర్తి, భీమవరం డీలర్ బొండాడ మోహన్ గుప్త, డీలర్ పాల్గొన్నారు.

'ఆర్‌టిసిలో ఉద్యోగోన్నతులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి'

తాడేపల్లిగూడెం: ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆర్‌టిసి ఉద్యోగుల ఉద్యోగోన్నతులకు ఈనెలాఖరులోగా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా రీజనల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం స్థానిక సూర్యవంశీ ఎంక్లేవ్‌లో రీజనల్ అధ్యక్షుడు ఎన్‌వి.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదరరావు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకొని ఉద్యోగోన్నతులకు వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్, ఇయు జిల్లా కార్యదర్శి ఎ.నారాయణ, జోనల్ మెంబర్లు పాల్గొన్నారు.

రికార్డుస్థాయిలో రేవు వేలం పాట

నరసాపురం: మాధవాయిపాలెం రేవు వేలం పాటలో రికార్డు నమోదైంది. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ, సీక్రెట్ వేలం పాట నిర్వహించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా టేకుశెట్టిపాలెం గ్రామానికి చెందిన విఘ్నేశ్వర సాండ్ క్వారీ అండ్ బోట్మేన్ లేబర్ కాంట్రాక్టు కోపరేటివ్ సొసైటీ రూ.4,18,19,959కు రేవును దక్కించుకుంది. ఇన్నేళ్ల చరిత్రలో ఇదే హెచ్చు మొత్తం. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించిన వేలం పాటలో ఎనిమిది మంది పాటదారులు ధరావత్తు రూ.33 లక్షలు చెల్లించి పాటలో పాల్గొన్నారు. ముందుగా బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో విఘ్నేశ్వర సొసైటీ రూ 3.64 కోట్లకు పాడగా రెండో స్థానంలో రాజులంక సొసైటీ రూ.3.40 కోట్లకు పాడింది. అయితే పాటను ఖరారు చేయకుండా సిక్రెట్ టెండర్లు తెరిచారు. అందులో కూడా కోనసీమ జిల్లాకు చెందిన విఘ్నేశ్వర సొసైటీనే అత్యధిక మొత్తంలో కోడ్ చేసింది. ఈ పాటను జిల్లా అధికారులు అధికారికంగా ఆమోదించాల్సి ఉంది. ఏప్రిల్ 1 నుంచి రేవు బాధ్యతలను మండల పరిషత్ పాటదారుడికి అప్పగించనుంది. క్యాక్రమంలో ఎంపిపి ఎం.సోనీ, సఖినేటిపల్లి వి.మల్లికార్జునరావు, ఎంపిడిఒ జివిఎస్.రామకృష్ణం రాజు, సఖినేటిపల్లి ఎంపిడిఒ కె.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర విద్యార్థులకు సత్కారం

నరసాపురం: సీతారామపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాల విద్యార్థులు ఇటీవల కానూరు పివిపి సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 341 కాలేజీల నుంచి 31 సిబ్బంది, 155 మంది విద్యార్థులు అటల్ టింకరింగ్ ల్యాబ్ మెంటర్లుగా సేవలందించారు. వారిని ఘనంగా సత్కరించారు. ఇంజినీరింగ్ కాలేజీల సిబ్బంది, విద్యార్థులు సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాథమిక సాంకేతిక పరిజ్ఞానంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఎపి ఉన్నత విద్యా మండలి, బే కన్సర్వేషన్ డెవలప్‌మెంట్ కమిషన్ (బి.సి.డి.సి), యునిసెఫ్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. యునిసెఫ్ ఇండియా చీఫ్ ఆఫీసర్ జెలాలెమ్ బి.టఫేస్సే, సమగ్ర శిక్ష రాష్ట్ర అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎఆర్.ప్రసన్న కుమార్, నీటి ఆయోగ్ ప్రోగ్రామ్ మేనేజర్ ప్రతీక్ దేశ్ ముఖ్ తదితరులు ప్రసంగించారు. స్వర్ణాంధ్ర కళాశాలకు ఎటిఎల్ మెంటర్ షిప్ ప్రోగ్రామ్ రికాగ్నైజేషన్ ఆఫ్ ఎటిఎల్ మెంటర్ ఇనిస్టిట్యూషన్‌గా స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) గుర్తింపు లభించింది. స్వర్ణాంధ్ర కాలేజీ ఎన్ఎస్ఎస్ డిపార్ట్‌మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.మాణిక్యాలరావుకు ఏప్రియేషన్ సర్టిఫికెట్ అందజేసినారు. కళాశాల చైర్మన్ కెవి.సత్యనారాయణ, కోశాధికారి కెవి.స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి పాల్గొన్నారు

24, 25 తేదీల్లో ఎస్‌కెఎస్‌డిలో జాతీయ సదస్సు

తణుకు: తణుకు ఎస్‌కెఎస్‌డి మహిళా డిగ్రీ, పీజీ (అటానమస్) కళాశాలలో ఈ నెల 24, 25 తేదీల్లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, డిసిబి బ్యాంకు, తణుకు ఆధ్వర్యంలో భారతదేశంలో వ్యవస్థాపకత సామాజిక ఆర్థిక కోణాలు - చారిత్రక, రాజకీయ దృక్కోణాలు అంశంపై రెండు రోజుల పాటు జాతీయ సదస్సు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ యు.లక్ష్మీ సుందరీబాయ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ఎన్ఐఆర్‌డి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ శంకర్‌ఛటర్జీ పాల్గొంటారని తెలిపారు.

క్షయపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - కాళ్ల

క్షయ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, జాగ్రత్త వహిస్తే పూర్తిగా నయమవుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్.సునీల్ తెలిపారు. శుక్రవారం కాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి, అదనపు జిల్లా వైద్యశాఖ అధికారి బి.భాను నాయక్ ఆదేశాల మేరకు ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి డాక్టర్ సరాబు సునీల్ అధ్యక్షతన అవగాహనా సదస్సు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ సరాబు సునీల్ మాట్లాడుతూ సివై-టిబి టెస్ట్ ప్రాముఖ్యతను వివరించారు. సవై-టీబీ టెస్టులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో



కాళ్లలో మానవహారం వైద్య సిబ్బంది

డాక్టర్ టి.భావన, ఎస్ఐ ఎన్.శ్రీనివాసరావు, సిహెచ్ఒ డి.విజయవతి, ఎంపిహెచ్ఇఒ ఎం.పాల్సన్, ఎస్‌టిఎస్.సృజన, ఎస్‌టిఎల్ఎస్.చంద్రరెడ్డి, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

గణపవరం : క్షయపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పిహెచ్‌సి డాక్టర్ పి.కిరణ్మయి అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవం మార్చి 24న జరుగుతుందని చెప్పారు దీన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక వైద్య సిబ్బంది గణపవరంలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ రెండు వారాలపాటు దగ్గు, సాయంత్రం జ్వరం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం ఉంటే స్థానిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు చికిత్స తీసుకుంటే నయమవుతుందని చెప్పారు. ర్యాలీ గణపవరంలో ప్రధాన రహదారుల్లో సాగింది. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి జాలాది విల్సన్‌బాబు,. కె.గిరిబాబు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదో తరగతి ఇంగ్లీష్ పరీక్ష

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండలంలోని పది పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో నాలుగు కేంద్రాల్లో శుక్రవారం ఇంగ్లీష్ పరీక్షకు 507 మందికి గాను 500 మంది విద్యార్థులు హాజరుకాగా, ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఇఒలు వై.లక్ష్మీనారాయణ, యు.నాగేశ్వరరావు తెలిపారు.

నరసాపురం : పది పరీక్షల్లో భాగంగా మూడవ రోజు శుక్రవారం నిర్వహించిన ఇంగ్లీషు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎంఇఒ పి.పుష్పరాజ్యం తెలిపారు. ఇంగ్లీషు పరీక్షకు పట్టణం, మండలంలోని ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో రెగ్యులర్, ప్రయివేట్ విద్యార్థులకు 1,736 గాను 1,700 హాజరయ్యారన్నారు.

ఉండి : మండలంలో శుక్రవారం నిర్వహించిన పదో తరగతి ఇంగ్లీష్ పరీక్షకు 12 మంది గైర్హాజరైనట్లు ఎంఇఒ కార్యాలయ సిబ్బంది తెలిపారు. 613 మంది విద్యార్థులకు గాను 601 మంది పరీక్షకు హాజరు కాగా 12 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మండలంలోని ఉప్పులూరు, యండగండి పరీక్షా కేంద్రాలను సిట్టింగ్ స్క్వాడ్ తనిఖీ చేశారు.

పాలకొల్లు రూరల్ : లంకలకోడేరు ఎ సెంటర్, బి సెంటర్‌లో స్టేట్ అబ్జర్వ్ డిస్టిక్ మోడల్ ఆఫీసర్ కె.నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా చూడాలని ఇన్విజిలేటర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ జి.వీరాస్వామి, ఎ సెంటర్ సిఎస్ అండ్ డిఒ ఇ.శ్రీలక్ష్మి, పి.హరిబాబు, బి సెంటర్ సిఎస్, డిఒ సురేష్ పాల్గొన్నారు.

మొగల్తూరు: మండలంలోని మొగల్తూరు, జగన్నాథపురం గ్రామాల్లో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాలను తహశీల్దార్ కె.రాజకిషోర్ తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లోని వివరాలు తెలుసుకుని పరీక్ష ప్రక్రియ సజావుగా జరుగుతుందని నిర్ధారించుకున్నారు. మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో శుక్రవారం ఇంగ్లీష్ పరీక్షలకు 788 మంది విద్యార్థులకు గాను 776 మంది హాజరయ్యారని ఎంఇఒ యు.శామ్యూల్ జాన్ తెలిపారు.

ఆకివీడు : మండలంలో పది పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఆంగ్ల పరీక్ష సందర్భంగా స్థానిక పరీక్షా కేంద్రాలను తహశీల్దార్ నండూరి వెంకటేశ్వరరావు పరిశీలించారు. స్థానిక జెడ్‌పి బాలుర హైస్కూల్, సెయింట్ అలోషియస్, నారాయణ హైస్కూల్ మూడు కేంద్రాలను ఆయన తనిఖీ చేసి మాట్లాడుతూ ఎక్కడా ఏ విధమైన సమస్యలు తలెత్తలేదని, పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా ఉపాధ్యాయులు గమనించాలని సూచించారు.

పంట పొలాల పరిశీలన

నరసాపురం: సరిపల్లి గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఈదా అనిల్ కుమారి శుక్రవారం పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఎటువంటి పురుగు మందులూ పిచికారీ చేయకూడదన్నారు. అలా పిచికారీ చేయడం వల్ల ఎక్కువగా గింజ గట్టి పడకుండా తాలు గింజలు ఏర్పడతాయని, రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతూ తప్పనిసరిగా ఈనెల 22వ తేదీలోపు ఇకెవైసి చేయించుకోవాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ 31వ తేదీలోపు చేయించుకోవాలని సూచించారు.

ఇకెవైసి నమోదు త్వరగా చేయాలి

ప్రజాశక్తి - మొగల్తూరు

రేషన్ కార్డు లబ్ధిదారుల ఇకెవైసి నమోదు ప్రక్రియ వేగంగా చేయాలని తహశీల్దార్ కె.రాజకిషోర్ సూచించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో డిటి సుగుణ, సంధ్య, రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లు ఉన్నారు.

CHANGE OF NAME

I, **YERRAMSETTI BUJJI**, holder of Indian Passport **No. N2792045**, Daughter of **YERRAMSETTI VENKATESWARA RAO** having permanent residence in 2-146, Turingpeta Narayanapuram Unguturu, West Godavari 534407, ANDHRA PRADESH, India, and presently residing in House no 4090 Way no 3738 Bowsher PC 130 Sultanate of Oman Intend to change my name from Vempala Sandhyarani for all practical purpose. Any objection towards my name change may please be communicated to Embassy of India, Muscat, Diplomatic Quarters, Al Khuwair, P.Box no. 1727 Postal Code 113, Ruwi Sultanate of Oman.

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఐ.ఎ. 402/2024

ఓ.యస్. నెం. 182/2024

Between:

1. శ్రీ గౌరుసు బాల హనుమాన్‌రెడ్డి -పిటీషనరు/వాది

మరియు

1. శ్రీమతి శీలంశెట్టి వి.లక్ష్మి, భర్త: బాలాజి, డోర్ నెం. 11-2-35/1, కదలివారి వీధి, త్రివేణి కాలేజ్ వెనుక, మండవల్లి చెలక, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా -రెస్పాండెంటు/ప్రతివాది

పై నెంబరు ఐ.ఎ. ఖప్ప పిటీషన్లో రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసులు అమలు పరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, ది. 04-04-2025వ తేదీ ఉదయం గం॥ 10.00 లకు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 04-04-2025

శ్రీమతి పి.తారాకుమారి

స్థలం: కొవ్వూరు   అడ్వకేట్, కొవ్వూరు

తేది:20-03-2025   సెల్: 9494606498

విద్యార్థులు అన్నింటా రాణించడం అభినందనీయం

నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ రమణారావు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

విద్యార్థులు చదువుతోపాటు వివిధ విభాగాల్లో రాణిస్తుండడం అభినందనీయమని నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్‌వి.రమణారావు కొనియాడారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో ప్రతిభ చూపుతున్న విద్యార్థులను గుర్తించి వారిని బరోడా అచీవర్స్ అవార్డులతో సత్కరించటం ఏటా ఆనవాయితీగా వస్తోందన్నారు. 2021-25కు సంబంధించి నిట్‌లో బిటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న కలిదిండి పవన్ తేజ సత్యవర్మ (బెస్ట్ ఇన్ అకడమిక్స్, 9.67 గ్రేడ్ పాయింట్లు), తుమ్మూరి మంజునాథ్ (బెస్ట్ ఇన్ స్పోర్ట్స్, నిట్‌లో 7, ఆలిండియా ఇంటర్ ఎన్ఐటి పోటీల్లో 4 పతకాలు), ఎస్.హర్షిత్ (బెస్ట్ ఇన్ ఆల్ రౌండర్ ఎక్స్ లెన్స్, టెక్రియా, టెడ్ ఎక్స్, టెక్నికల్ ఈవెంట్స్) ఎంపిక చేసి వారికి ప్రొఫెసర్ రమణారావు శుక్రవారం బరోడా అచీవర్స్ అవార్డులు, జ్ఞాపికలతో సత్కరించటంతో పాటు ఒక్కొక్కరికి రూ 31 వేలు చొప్పున ముగ్గురికి మొత్తం రూ 93 వేలు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రమణారావు మాట్లాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్ రెడ్డి, బ్యాంక్ ఆఫ్ బరోడా డిప్యూటీ రీజనల్ హెడ్ చింతలపూడి శ్రీనివాసులు, రీజనల్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ రాహుల్ ఖాజా, బ్యాంక్ ఆఫ్ బరోడా పెదతాడేపల్లి బ్రాంచి మేనేజర్ ఎం.కేథారి పాల్గొన్నారు.

ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - తణుకు రూరల్

ఉపాధి కూలీలకు రెండు నెలలుగా నిలిచిపోయిన బకాయిలు వెంటనే చెల్లించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంక్షేమ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చిన్న వీరభద్రరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పనలో భాగంగా చేపట్టిన ఉపాధి హామీ చట్టం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. మండుటెండలో పనులు చేసిన కార్మికులకు సకాలంలో డబ్బులు చెల్లించకపోతే వారి జీవనోపాధి ఎలా సాగుతుందని ప్రశ్నించారు. జనవరి నుంచి నేటి వరకూ ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించకపోవడం దారుణం అన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రశ్నించడం కోసమే జనసేన ఉందని చెప్పుకునే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తాను మంత్రిగా బాధ్యత వహిస్తున్న శాఖలో ఉపాధి కూలీలకు ఇబ్బంది కలిగితే పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారికి వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

దాతల సహకారం మరువలేనిది

ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణ అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. లోతట్టుగా ఉన్న ప్రాంగణాన్ని వాకింగ్ ట్రాక్‌కి క్రీడలకు ఉపయోగపడే విధంగా తయారు చేయడంపై నిర్వహణ బాధ్యతలు తీసుకున్న ఎన్‌వి.సత్యనారాయణ మిత్ర బృందాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో పాఠశాల ప్రాంగణం మొత్తం అభివృద్ధి చేసి ప్రాంగణంలోనే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు, పట్టణ ప్రముఖులను అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలని ఎంఎల్ఎకు వినతి

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం నియోజకవర్గ సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్‌కు పట్టణంలోని ఆయన స్వగృహంలో యర్రంశెట్టిపాలెం గ్రామ మాజీ సర్పంచి కూనపరెడ్డి వీర వెంకట విజయరంగారావు శుక్రవారం వినతిపత్రాన్ని సమర్పించారు. నర్సాపురం మున్సిపాల్టీ డ్రెయినేజీ మురుగునీరు, వ్యర్థాలను రుస్తుంబాద మురుగు కాలువలోకి మళ్లించడం వల్ల, సార్వా, దాళ్వా పంటలు ముంపునకు గురై ఆరేళ్లుగా ఊడ్చడం లేదన్నారు. మురుగు కాలువ ఆక్రమణలకు గురవ్వడం వల్ల, నీటి పారుదల జరగడం లేదన్నారు. కాలువలో ఆక్రమణలు తొలగించి, నర్సాపురం మున్సిపాల్టీ ప్రజల మురుగునీరు, వ్యర్థాలు మురుగు కాలువలో కలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్వా పంటను తీసుకెళ్లే రుస్తుంబాద గ్రామంలోని మైలాబత్తుల శ్రీనివాస్ ఇంటి వద్ద నుంచి సెవెంత్ డే స్కూల్ వరకూ పుంతగట్టు దారి అధ్వానంగా ఉందని, వెంటనే కొత్త రోడ్డు నిర్మాణ పనులను చేపట్టి రైతులకు అండగా నిలవాలన్నారు. యర్రంశెట్టిపాలెం పంచాయతీ పితాని మెరక నుంచి మేడిదివారి మెరక వరకూ 2019లో రూ.2.42 కోట్లతో రోడ్డుకు శంకుస్థాపన చేశారే తప్ప ఇప్పటి వరకు ఆ రోడ్డు నిర్మాణ పనులు జరగలేదని, వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎంఎల్ఎ నాయకర్‌కు రంగారావు విన్నవించారు.

షేర్స్ సర్టిఫికెట్స్ పోయినవి

నా తండ్రి గారు అయిన మడిపల్లి శ్రీ కృష్ణమూర్తి గారి పేర, నా తల్లి గారు అయిన మడిపల్లి చంద్రావతి గారి పేర వేరు వేరు కంపెనీలలో షేర్ సర్టిఫికేట్లు గలవు. సదరు ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్‌లను స్టాక్ బ్రోకర్ వద్దకు తీసుకువెళ్తుండగా మార్గ మధ్యంలో సదరు ఒరిజినల్ షేరు సర్టిఫికేట్లు ఉన్న బ్యాగ్ పడిపోయింది. సదరు ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్లు ఉన్న బ్యాగు ఎవరికైనా దొరికిన యడల దయచేసి ఈ దిగువ తెలియజేసిన చిరునామాకు తీసుకువచ్చి ఇవ్వవలసినదిగా కోరుచున్నాను. దొరికిన ఎడల తీసుకువచ్చిన వారికి తగు బహుమానం ఇవ్వబడును.

మడిపల్లి అన్నపూర్ణ దేవి
(గుగ్గిలం అన్నపూర్ణ దేవి శ్రేష్ఠి)
C/o. చంద్రశేఖర సుబ్రహ్మణేశ్వర స్వామి,
Resident of HIG-40, A.P.H.B.Colony,
Bhimavaram,
Andhra Pradesh - 534201
Ph.no:+91 99590 59998

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఓ.యస్. నెం. 182/2024

Between:

1. శ్రీ గౌరుసు బాల హనుమాన్ రెడ్డి -వాది

మరియు

1. శ్రీమతి శీలంశెట్టి వి.లక్ష్మి, భర్త: బాలాజి, డోర్ నెం. 11-2-35/1, కదలివారి వీధి, త్రివేణి కాలేజ్ వెనుక, మండవల్లి చెలక, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా -ప్రతివాది

వాది ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం మీపై దాఖలు చేసిన పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు దావా సమన్లు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా దావా సమన్లు అమలు పరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, **ది. 04-04-2025వ తేదీ ఉదయం గం॥ 10.00 లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 04-04-2025

శ్రీమతి పి.తారాకుమారి

స్థలం: కొవ్వూరు   అడ్వకేట్, కొవ్వూరు

తేది:20-03-2025   సెల్: 9494606498

గ్రామపంచాయతి కార్యాలయం, సానారుద్రవరం

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.nill/2025   తేది.18-03-2025

ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, సానారుద్రవరం గ్రామ పంచాయితీ యందు 2025-26 సం॥నకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహణకు గాను సీల్డు టెండర్లు ది. 26-03-2025 తేది ఉదయం గం.10.30 ని॥లకు గ్రామ పంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 12-00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. మిగిలిన విషయములు ఈ కార్యాలయం పని వేళల యందు కోరి పొందవచ్చును.

వ.నెం.	పని వివరము	పని కాలము	ధరావత్తు
1	ట్యాంక్ వాచర్	01-04-2025 నుండి 31-03-2026 వరకు అనగా ఒక సంవత్సర కాలం	రూ. 1000/- లేక సాల్వేన్సి
2	స్వీపర్	"	"
3	ఎలక్ట్రీషియన్	"	"

కార్యదర్శి వారి నోట్: గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయితీ నిల్వలను బట్టి పేమెంట్ జరుపబడును.

సం/- **శ్రీమతి నున్న రాజేశ్వరమ్మ**, సర్పంచ్, సానారుద్రవరం గ్రామపంచాయితీ, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **పి. సీతారామ్**, గ్రామపంచాయితీ కార్యదర్శి, సానారుద్రవరం, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము, చెరుకుమిల్లి

టెండరు నోటీసు

రి.క. నెం./2025   తేది.21-3-2025

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, చెరుకుమిల్లి గ్రామపంచాయితీకి 2025-2026 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2025 నుండి 31-3-2026 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 26-03-2025 సంవత్సరము తేదీన ఉదయం 11-00 గంటల నుండి స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిర్వహణకు 2 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **ఎస్. శంకరం**, పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, చెరుకుమిల్లి, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, సిద్ధాపురం

టెండరు నోటీసు

రి.క. నెం./2025   తేది.21-3-2025

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, సిద్ధాపురం గ్రామపంచాయితీకి 2025-2026 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2025 నుండి 31-3-2026 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 27-03-2025 సంవత్సరము తేదీన ఉదయం 11-00 గంటల నుండి స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిర్వహణకు 3 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ. 50/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **బి.సతీష్** (ఇన్‌ఛార్జ్), పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, సిద్ధాపురం,ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, భీమలాపురం, ఆచంట మండలం, ప॥గో॥జిల్లా

టెండరు నోటీసు

తేది.21-3-2025

పశ్చిమగోదావరి జిల్లా, ఆచంట మండలం, భీమలాపురం గ్రామపంచాయతీ పరిధిలో 2025-2026 సం॥రం ఈ క్రింది తెలిపిన ప్రకారము ది. 01-04-2025వ తేది నుండి 31-3-2026వ తేది వరకు అనగా ఒక సం.రం.నకు కాల పరిమితి కాంట్రాక్టు పద్ధతి పై పనిచేయుటకు మరియు ఈ దిగువ ఐటంలకు సంబంధించి సామానులు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 29-03-2025 తేదిన ఉదయం 11.00 గంటలకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం గం. 12.30 ని॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరింపబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	ఐటం వివరం	పోస్టుల సంఖ్య	ధరావత్తు రూ.లలో
1	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన నీటి సరఫరా పనులు నిర్వహణ కొరకు	1	రూ. 100/-
2	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన పారిశుధ్య పనులు నిర్వహణ కొరకు	3	రూ. 100/-
3	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన వీధి లైట్స్ పనులు నిర్వహణ కొరకు	1	రూ. 100/-
4	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను ఎలక్ట్రికల్ సామానులు సరఫరా		రూ. 100/-
5	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను ప్రజా ఆరోగ్య సామాగ్రి సామానులు సరఫరా		రూ. 100/-
6	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను నీటి సరఫరా సామాగ్రి సామానులు సరఫరా		రూ. 100/-
7	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను స్టేషనరి బుక్స్ అండ్ ఫామ్స్ సామానులు సరఫరా		రూ. 100/-

సం/- **శ్రీ యస్. సురేష్**, పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి - భీమలాపురం, ఆచంట మండలం, ప॥గో॥జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, వడ్లమాను

టెండరు ప్రకటన

తేది.21-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, వడ్లమాను గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 26-03-2025వ తేదీ ఉదయం 12.00 గంటలకు వడ్లమాను పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 3.00 గం॥లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	ట్యాంక్ ఆపరేటర్లు	2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	ఎలక్ట్రీషియన్లు	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
3	స్వీపరు	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- **పల్లగాని వెంకన్నబాబు**, గ్రామపంచాయితీ కార్యదర్శి, వడ్లమాను, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **జలసూత్రం లక్ష్మీకుమారి**, సర్పంచ్, వడ్లమాను గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము, ప్రగడపల్లి, పోలవరం మండలం, ఏలూరు జిల్లా

టెండరు నోటీసు

రి.క. నెం.1/2025   తేది.21-3-2025

ఏలూరు జిల్లా, పోలవరం మండలం, ప్రగడపల్లి గ్రామపంచాయతీకి 2025-2026 సం॥నకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు గల కాలమునకు ఈ దిగువన తెల్పిన వివిధ సేవలు నిర్వహించుటకు మరియు వివిధ రకాల సామాగ్రి సప్లయి చేయుటకు సంబంధించిన సీల్డు టెండర్లు ది. 25-03-2025వ తేదీ మధ్యాహ్నం గం॥ 2.00 లకు గ్రామపంచాయతీ నందు టెండరు దాఖలు చేయవలెను. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.00లకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అధికారం ఇవ్వబడిన వారిచే గాని టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరం	పోస్టుల సంఖ్య	ధరావత్తు రూ.లలో
1	ట్యాంకు ఆపరేటరు పోస్టులు	07	50/-
2	క్లాప్ మిత్రా	03	50/-
3	క్లాప్ మిత్రా & Shed	01	50/-
4	ఎలక్ట్రీషియన్	01	50/-
5	ముగ్గు, బ్లీచింగ్ సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		100/-
6	వాటర్ వర్క్ సామాగ్రి సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		100/-
7	PH ఆర్టికల్స్ సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		100/-
8	వీధి దీపములు విడి భాగములు సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		100/-
9	పారిశుద్ధ్య సిబ్బందికి స్టేషనరీ సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		100/-

సం/- **వి. రాజు కుమార్**, పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి - ప్రగడపల్లి, పోలవరం మండలం, ఏలూరు జిల్లా